క్లుప్తంగా

చింతామణి ట్రస్టు సేవలు ప్రశంసనీయం

కవిటి: హైదరాబాద్ కేంద్రంగా పనిచేస్తున్న కవిటి ఉద్దానం ఇలవేల్పు చింతామణి అమ్మవారి ట్రస్టు సేవలు అమూల్యమైనవని కవిటి మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు పూడి లక్ష్మణరావు అన్నారు. కవిటి గ్రామదేవత ఉద్దానం ప్రజల ఆరాధ్యదైవం చింతామణి అమ్మవారికి ట్రస్టు ప్రతినిధులు రూ.3.50 లక్షల విరాళాన్ని గురువారం అందజేశారు. ఈ నిధులతో గుడి ఆవరణలో వాణిజ్య సముదాయం నిర్మాణానికి పూడి లక్ష్మణరావు, పాండవ శేఖర్ భూమిపూజ చేశారు. అద్దె భవనాల నిర్మాణానికి ముందుకు వచ్చిన చింతామణి ట్రస్టు ప్రతినిధులు ఇందిరాదేవి, చింతామణి కుమార్‌ల ఔదార్యానికి గ్రామపెద్దలు అభినందనలు తెలియజేశారు.

మందసలో ఉచిత నేత్ర వైద్య శిబిరం

మందస: జిల్లా అంధత్వ నివారణసంస్థ, సోంపేట ఆరోగ్యవరం ఆధ్వర్యంలో మందసలో గురువారం ఉచిత నేత్ర వైద్య శిబిరాన్ని నిర్వహించారు. 48 మందికి వైద్య పరీక్షలు చేయగా..వీరిలో పది మందికి శస్త్రచికిత్సలు అవసరమని గుర్తించారు. 18 మందికి మందులు, ఏడుగురికి కంటి అద్దాలను అందజేశారు. కార్యక్రమంలో ఒరియా యంగ్‌మెన్స్ లైబ్రరీ సభాపతి దుర్గాప్రసాద్‌పాణిగ్రాహి, కమిటీసభ్యులు ఆరోగ్యవరం నేత్రవైద్యుడు పి.ఉగ్రసేన్, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థికి అభినందన

మందస: హరిపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి బత్తిన హర్ష ప్రతిభ చూపాడు. అల్లూరి సీతారామరాజు జిల్లా కంటబంసుగూడా జీటీడబ్ల్యూస్కూల్‌లో జరిగిన అండర్-14 వాలీబాల్ పోటీల్లో హర్ష శ్రీకాకుళం జట్టులో మంచి ప్రతిభ చూపాడు. హర్షను వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ నాయకుడు, సర్పంచ్ జగన్నాథపురం పురుషోత్తం, పేరెంట్ కమిటీ చైర్మన్ వారణాసి కళా, ప్రధానోపాధ్యాయుడు ఉమారాజు గురువారం అభినందించారు. కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు ఎస్.రామారావు, కె.కిరణ్‌కుమార్, ఉపాధ్యాయులు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

సంక్షేమంతోనే రాష్ట్రాభివృద్ధి



బ్రోచర్లను అందజేస్తున్న పార్టీ నాయకురాలు దువ్వాడ హైందవి తదితరులు

కోటబొమ్మాళి: సంక్షేమం పథకాలను సక్రమంగా అమలు చేస్తూ రాష్ట్రాభివృద్ధికి కృషిచేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి రానున్న ఎన్నికల్లో మద్దతుపలకాలని టెక్కలి మాజీ ఎంపీపీ ఎస్.రాఘవరావు కోరారు. కోటబొమ్మాళి 1, 2 సచివాలయాల పరిధిలోని మెయిన్ రోడ్డు, విలేకరుల కాలనీ, సత్యన్నారాయణనగర్, బీఎస్ఎం పెట్రోల్‌బంకు వీధుల్లో 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను తెలియజేశారు. నాలుగున్నరేళ్లలో చేకూరిన లబ్ధిని వివరించి బ్రోచర్లను అందజేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీలు బోయిన నాగేశ్వరరావు, దుక్క రోజారాణి, దువ్వాడ హైంధవి, టి.మోహన్, సర్పంచ్‌లు కాళ్ల సంజీవరావు, అనపాన బాలకృష్ణ, యిర్రి చిరంజీవి, దాసరి మోహనరావు, డబ్బీరు ప్రదీప్, పొట్నూరు బుజ్జి, తోట సింహాచలం, డీలర్ కృష్ణారావు పాల్గొన్నారు.

నేడు వైఎస్సార్‌సీపీ టెక్కలి నియోజకవర్గ సమావేశం

టెక్కలి: టెక్కలి ఆదిత్య కల్యాణ మండపంలో శుక్రవారం ఉదయం వైఎస్సార్‌సీపీ నియోజకవర్గస్థాయి సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ కార్యాలయ సిబ్బంది, సమన్వయకర్త దువ్వాడ వాణి కార్యాలయ సిబ్బంది తెలిపారు. ఈ మేరకు గురువారం ఓ ప్రకటన విడుదల చేశారు. నియోజకవర్గంలోని నాయకులు, కార్యకర్తలు, అభిమానులంతా హాజరు కావాలని కోరారు.

తపాల ఉద్యోగుల నిరసన

కవిటి: తమ ప్రధాన డిమాండ్లను కేంద్ర ప్రభుత్వం పరిశీలించి పరిష్కరించాలని కోరుతూ తపాలా ఉద్యోగుల సంఘం నాయకులు కోరారు. ఈ మేరకు కవిటి సబ్‌పోస్టాఫీసు ఆవరణలో ప్లకార్డులతో గురువారం నిరసన తెలియజేశారు. రోజుకు ఎనిమిది గంటల పని, పింఛన్ సదుపాయాల్ని అమలు చేయాలని, రూ.5 లక్షలు గ్రాట్యూటీ, గ్రూప్ ఇన్సూరెన్స్ స్కీం పరిమితుల్ని రూ.5 లక్షలకు పెంచాలని నినాదాలు చేశారు. కార్యక్రమంలో తపాల ఉద్యోగుల సంఘం నేతలు, సభ్యులు బెండి రోషిణి, పూడి వంశీకృష్ణ, జల్లు రంజిత్, అప్పారావు ఉన్నారు.

మంచినీటి సరఫరా



ప్రజలకు మంచినీటిని అందిస్తున్న దృశ్యం

మందస: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పర్యటనలో ప్రజలకు ఎటువంటి ఇబ్బందుల్లేకుండా అన్ని సదుపాయాలు కల్పించారు. బ్యారికేడ్లు ఏర్పాటు చేశారు. రాకపోకలకు ఎటువంటి ఆటంకాల్లేకుండా చర్యలు తీసుకున్నారు. దారి పొడవునా మంచినీటి సౌకర్యం కల్పించారు.



అడ్వాన్స్ హేపీ బర్త్‌డే అంటూ ఫ్లెక్సీ చూపుతున్న శివస్వాములు



ఉద్దానం కదిలివచ్చింది..



సభకు తరలి వస్తున్న ఆదివాసీ గిరిజనులు

ఉద్దానం ప్రాంతంలోని ఊళ్లకు ఊళ్లు కదిలి వచ్చాయి. తమ అభిమాన నాయకుడుని చూసి మురిసిపోయాయి. అడగకుండానే అన్నీ సమకూర్చుతున్న నేతను చూసి సంబరపడిపోయాయి. కంచిలి మండలం మకరాంపురంలో వైఎస్సార్ సుజలధార పథకాన్ని, పలాసలో కిడ్నీ ఆస్పత్రిని ప్రజలకు అంకితం చేసేందుకు గురువారం వచ్చిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని చూసేందుకు జిల్లా వ్యాప్తంగా జనం తరలివచ్చారు. ప్రధానంగా ఉద్దానం ప్రాంతాలైన పలాస, వజ్రపుకొత్తూరు, మందస, ఇచ్ఛాపురం, కవిటి, కంచిలి, సోంపేట మండలాలకు చెందిన ప్రజలు పలాసలోని రైల్వే గ్రౌండ్‌లో జరిగిన సీఎం బహిరంగ సభకు భారీగా హాజరయ్యారు. వృద్ధులు, దివ్యాంగులు, మహిళలు, చిన్నారులు, గిరిజన మహిళలు పలాస వైపే అడుగులు వేశారు. సీఎం జగన్ రాకతో పలాస-కాశీబుగ్గ జంట పట్టణాలు జన సునామీని తలపించాయి. సభా ప్రాంగణంలో కుర్చీలు ఖాళీ లేకపోవడంతో వేలాదిమంది బయట ఉండిపోయారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు ఆస్కారం లేకుండా పోలీసులు భారీ బందోబస్తు నిర్వహించారు.

– కాశీబుగ్గ, పలాస, వజ్రపుకొత్తూరు, వజ్రపుకొత్తూరు రూరల్, మందస, సోంపేట, కంచిలి, ఇచ్ఛాపురం రూరల్



సమావేశానికి వస్తున్న దివ్యాంగుడు

సీఎం జగన్‌ను కలిసిన దువ్వాడ దంపతులు



సీఎం జగన్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న ఎమ్మెల్సీ శ్రీనివాస్, సమన్వయకర్త వాణి

టెక్కలి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్, వైఎస్సార్‌సీపీ టెక్కలి నియోజకవర్గ సమన్వయకర్త దువ్వాడ వాణిలు పలాసలోని హెలీప్యాడ్ వద్ద గురువారం కలిశారు. సీఎంకు పుష్పగుచ్ఛాన్ని అందజేసి స్వాగతం పలికారు.



ముఖ్యమంత్రి జగన్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న కేంద్రమాజీ మంత్రి కిల్లి కృపారాణి



సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితో మంత్రి సీదిరి అప్పలరాజు కుటుంబ సభ్యులు

సీఎం జగన్‌కు సమస్యలు నివేదన

- ముఖ్యమంత్రిని కలిసిన జెడ్పీ చైర్‌పర్సన్ విజయ



సీఎం జగన్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ, సమన్వయకర్త సాయిరాజ్ దంపతులు

కంచిలి: మండలంలోని మకరాంపురంలో డాక్టర్ వైఎస్సార్ సుజలధార ప్రాజెక్టును ప్రారంభించేందుకు బుధవారం వచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ పిరియా విజయ, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇచ్ఛాపురం నియోజకవర్గ సమన్వయకర్త పిరియా సాయిరాజ్ దంపతులు హెలీప్యాడ్ వద్ద పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో నెలకొన్న పలు సమస్యల్ని సీఎం జగన్‌కు నివేదించారు. ఇచ్ఛాపురం మండలం బాహుదా నదిపై పదకొండు ఓపెన్‌హెడ్ చానల్ల అభివృద్ధి పనులు మంజూరు చేయాలని, సాగునీటి సమస్యలను పరిష్కరించేందుకు వంశధార, బాహుదా నదులను అనుసంధానం చేయాలని, సోంపేట మండలం బారువ నుంచి కొర్లాం వరకు, బారువ నుంచి కంచిలి వరకు రోడ్లను వెడల్పు చేయాలని, కవిటి, సోంపేట మండలాల్లో కవిటి పట్టణం, బారువ పట్టణం మధ్య గ్రామీణ పర్యాటకం, దేవాలయ పర్యాటకం అభివృద్ధి చేయాలని, శ్రీకాకుళం జిల్లా పరిషత్, శ్రీకాకుళాన్న నోడల్ ఏజెన్సీగా 'ఆత్మ నిర్భర్ భారత్ అభియాన్ పథకం'కింద వ్యవసాయ ఉద్యానవన ప్రాసెసింగ్ పరిశ్రమల అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. కవిటి, కంచిలి, ఇచ్ఛాపురం మండలాల్లో నివసిస్తున్న బెంతొరియా ప్రజలకు ఎస్టీ కులధ్రువీకరణ పత్రాల జారీకి చర్యలు చేపట్టాలని, ప్రతిపాదిత కోకోనట్ పార్క్‌ను కవిటి మండలంలో ఏర్పాటు చేయాలని, కంచిలి మండలం మఠం సరియాపల్లి పీహెచ్‌సీని 30 పడకల ఆస్పత్రిగా అభివృద్ధి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఇచ్ఛాపురం మండలంలో 11 గ్రోయిన్లను సరిచేయాలని, సోంపేట, కంచిలి, కవిటి మండల హెడ్‌క్వార్టర్ పట్టణాల్లో డిగ్రీ కళాశాలలు, సోంపేట మండలం బారువ పట్టణంలో పాలిటెక్నిక్ కళాశాల మంజూరు కోసం సంబంధిత అధికారులను ఆదేశించాలని, మత్స్యకారుల ప్రయోజనాల కోసం కవిటి మండలం ఇద్దివానిపాలెం ఫిషింగ్ హార్బర్ ఏర్పాటు చేయాలని కోరారు. అలాగే ఇద్దివానిపాలెంలో పునరావాస మత్స్యకార గ్రామం సమీపంలో కేటాయించిన లేఅవుట్ స్థలాల్లో ప్రతి లబ్ధిదారునికి రూ. 3 నుంచి రూ. 4 లక్షలు వరకు ప్రత్యేక ప్యాకేజీ మంజూరు చేయాలని, 2010 జూలైలో సోంపేటలో ఏర్పాటు చేయతలపెట్టిన 2,640 మెగావాట్ల పవర్ ప్రాజెక్ట్ రద్దుచేయాలని చేసిన ఉద్యమంలో సోంపేట సబ్‌కోర్టు, ఎంఎంసీ, టెక్కలి పవర్‌ప్లాంట్‌లో పెండింగ్‌లో ఉన్న పబ్లిక్, పోలీస్ డిపార్ట్‌మెంట్, కోర్టు కేసుల మధ్య పెండింగ్‌లో ఉన్న కోర్టు కేసుల రద్దు చేయాలని విన్నవించారు. జీఎం నంబర్:329 రద్దు చేయాలని, గత టీడీపీ ప్రభుత్వ హయాంలో నాగార్జున కన్‌స్ట్రక్షన్ కంపెనీ చేపల పెంపకం కోసం భూమిలో నిర్మించిన వాగులను తొలగించాలని, సోంపేట మండలంలో ఉన్న పైడిగాం ఆనకట్ట, దాని ఛానల్‌ను మార్చేందుకు చర్యలు చేపట్టాలని, నియోజకవర్గంలో నివసిస్తున్న రాళో కులాన్ని బీసీ జాబితాలో చేర్చడానికి పరిశీలించాలని, సోంపేట పట్టణంలో బాలికల ప్రభుత్వ జూనియర్ కళాశాలను కో-ఎడ్యుకేషన్ ప్రభుత్వ జూనియర్ కళాశాలగా మార్చచేయాలని, ఇచ్ఛాపురం మండలం కొళిగాం, కీర్తిపురం, పాయితారి గ్రామాల్లో నివసిస్తున్న ముండాల కులస్తులకు కులధ్రువీకరణ పత్రాల జారీకి అవసరమైన చర్యలు చేపట్టాలని కోరారు.

సీఎంకు ధన్యవాదాలు: సాయిరాజ్

కంచిలి: ఇచ్ఛాపురం, పలాస నియోజకవర్గాల్లో డాక్టర్ వైఎస్సార్ సుజలధార ప్రాజెక్టు, డాక్టర్ వైఎస్సార్ సూపర్ స్పెషాలిటీ కిడ్నీ పరిశోధన కేంద్రం, ఆస్పత్రులను ఏర్పాటు చేసి ప్రారంభించిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి వైఎస్సార్‌సీపీ ఇచ్ఛాపురం నియోజకవర్గ సమన్వయకర్త పిరియా సాయిరాజ్ ధన్యవాదాలు తెలియజేశారు. ఈ మేరకు ఆయన కార్యాలయం నుంచి పత్రికా ప్రకటనను గురువారం సాయంత్రం విడుదల చేశారు. ఉద్దానానికి ఊపిరిపోసిన జగనన్నను ఈ ప్రాంత ప్రజకు శాశ్వతంగా గుర్తుంటారని అన్నారు.

రత్తకన్నలో ప్రైమరీ హెల్త్‌సెంటర్ ఏర్పాటుకు..



సీఎం జగన్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఆదిరెడ్డి

ఇచ్ఛాపురం: ఇచ్ఛాపురం మున్సిపాలిటీ రత్తకన్న గ్రామంలో ప్రైమరీ హెల్త్‌సెంటర్‌ను ఏర్పాటు చేయాలని వైఎస్సార్‌సీపీ ప్రచారవిభాగం కమిటీ జిల్లా అధ్యక్షుడు, మున్సిపాలిటీ 20 వార్డు కౌన్సిలర్ తాడి ఆదిరెడ్డి కోరారు. ఈ మేరకు పలాసలో కిడ్నీ పరిశోధన కేంద్రం ప్రారంభానికి విచ్చేసిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశారు.

సీఎంను కలిసిన ఎమ్మెల్సీ



సీఎం జగన్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న ఎమ్మెల్సీ దంపతులు, కుమారుడు శివాజీ

కంచిలి: మకరాంపురం గ్రామానికి వచ్చిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని హెలీప్యాడ్ వద్ద ఎమ్మెల్సీ నర్తు రామారావు కలిశారు. పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. పలు సమస్యల్ని సీఎం జగన్ దృష్టికి తీసుకెళ్లారు. బాహుదా నది నుంచి ఈదుపురం వరకు రైతులకు సాగునీరందించే కాలువకు మరమ్మతులు చేపట్టాలని, ఇచ్ఛాపురం నియోజకవర్గంలోని కిడ్నీ రోగులకు పలాస వరకు ఆర్టీసీ బస్సులో ఉచితంగా ప్రయాణించే వీలు కల్పించాలని, వంశధార నది నీటిని బాహుదానదికి అనుసంధానించాలని, యాదవ సామాజిక వర్గాన్ని బీసీ-డీ నుంచి బీసీ-బీలోకి మార్చేందుకు చర్యలు చేపట్టాలని విన్నవించారు. అలాగే ఎలుగుబంటి దాడిలో కాళ్లు కోల్పోయిన ఇచ్ఛాపురం మండలం బిర్లంగి తోటూరు చెందిన జోగల దిలీప్‌కు, అనారోగ్యంతో బాధపడుతున్న సోంపేట మండలానికి చెందిన మత్స్యకార నాయకుడు మద్దు రాజారావుకు సీఎం రిలీఫ్ ఫండ్ ఇప్పించాలని ఫండ్ ఇప్పించాలని విజ్ఞప్తి చేశారు. అలాగే ఇచ్ఛాపురం నియోజకవర్గాన్ని కరవు ప్రాంతంగా గుర్తించాలని కంచిలి మండలం ఆదివారం సంత మకరాంపురం కూడలి నుంచి బి.గొనపపుట్టుగ వరకు డబుల్‌రోడ్డు నిర్మించాలని కోరారు. ముఖ్యమంత్రిని కలిసి వారిలో రామారావు భార్య చామంతి, కుమారుడు శివాజీ ఉన్నారు.

- జగన్‌కు ఉద్దానం రుణపడి ఉంటుంది



సీఎంను కలవడానికి వచ్చిన యూడీఎఫ్ నాయకులు

మందస: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి రుణపడి ఉంటామని ఉద్దానం డెవలప్‌మెంట్ ఫోరం నాయకులు అన్నారు. సీఎం పర్యటనలో ఆయనను కలవడానికి వీరంతా గురువారం పలాస వచ్చారు. ఎన్నో ఏళ్లుగా కిడ్నీవ్యాధిపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని, సమస్యలపై పోరాడుతున్నామన్నారు. ఉద్దాన అభివృద్ధి వేదిక పేరిట కిడ్నీవ్యాధిగ్రస్తులకు సాయం కూడా అందించామన్నారు. జగనన్న పాదయాత్రలో కిడ్నీవ్యాధి సమస్యను వివరించడంతో సానుకూలంగా స్పందించారన్నారు. ఎట్టకేలకు ఈ ప్రాంతానికి ప్రభుత్వం న్యాయం చేసిందని అధ్యక్షుడు సొర్ర రామారావు అన్నారు. కిడ్నీ రీసెర్చ్ కేంద్రం, వైఎస్సార్ సుజలధారతో ఈ ప్రాంతం కష్టాలు తీరితాయి. థాంక్స్ టు సీఎంసార్.

- సీఎం జగన్‌ను కలిసిన సోంపేట ఎంపీపీ



సీఎం జగన్‌ను దుశ్శాలువతో సత్కరిస్తున్న ఎంపీపీ నిమ్మన దాస్

సోంపేట: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ఎంపీపీ డాక్టర్ నిమ్మన దాస్ గురువారం కంచిలి మండలం అంపురం గ్రామంలోని హెలిప్యాడ్ వద్ద కలుసుకున్నారు. ఈ సందర్భంగా సీఎంకు దుశ్శాలువ కప్పి సత్కరించారు. ఇచ్ఛాపురం నియోజకవర్గానికి వంశధార నీటిని సాగునీరుగా అందజేయాలని, సోంపేట మండలంలోని పైడిగాం ప్రాజెక్టును అభివృద్ధి చేయాలని, సోంపేట ప్రధాన రహదారిని విస్తరించాలిన ముఖ్యమంత్రికి విన్నవించారు.



సీఎం జగన్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న చైర్‌పర్సన్ పిలక రాజలక్ష్మి

- నీటి సమస్య పరిష్కరించాలని..

ఇచ్ఛాపురం: ఇచ్ఛాపురం పురపాలక సంఘంలోని మొదటి మూడు వార్డులతో పాటు రత్తకన్న గ్రామంలో నెలకున్న మంచినీటి సమస్యను పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజలక్ష్మి కోరారు. ఈ మేరకు మఖరాంపురంలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని కలిసి విజ్ఞప్తి చేశారు. మున్సిపాలిటీ పరిధిలో నీటిసమస్య పరిష్కారానికి రూ. 58 కోట్లతో ఏఐబీ ప్రాజెక్టు నిర్మాణ దశలో ఉండడంతో మొదటి మూడు వార్డులతోపాటు రత్తకన్న గ్రామాల ప్రజలకు నీటి సమస్య పరిష్కారంలో భాగంగా తాత్కాలికంగా ఉద్దానం నీటిప్రాజెక్టుకి అనుసంధానం చేసి సమస్యను పరిష్కరించేలా చూడాలని కోరారు. అలాగే పట్టణంలోని సురంగి రాజా క్రీడా మైదానాన్ని 'ఆడుదాం ఆంధ్రా' కార్యక్రమంలో రూ. 4 కోట్లతో మినీస్టేడియంగా అభివృద్ధి చేయాలని కోరారు.

- తరలివచ్చిన విశ్రాంత ఆర్మీ అధికారులు



సీఎం జగన్‌ను కలవడానికి వచ్చిన విశ్రాంత జవాన్లు

కాశీబుగ్గ: పలాస పర్యటనకు గురువారం వచ్చిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కార్యక్రమానికి రిటైర్డు ఆర్మీ జవాన్లు, విశ్రాంత అధికారులు భారీగా తరలివచ్చారు. ఈ సందర్భంగా హెలీప్యాప్ వద్ద ముఖ్యమంత్రి అధికారిక సిబ్బందికి విశ్రాంతి ఆర్మీ ఉద్యోగుల ప్రతినిధిగా ఒకరు కలిసి వారి సమస్యలను విన్నవించారు. విశ్రాంత ఉద్యోగులకు సైతం ఇంటి స్థలాలు ఇప్పించాలని కోరారు.

- ముఖ్యమంత్రికి జీడి ముత్యాలహారం

కాశీబుగ్గ: పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధిలో ఉన్నటువంటి జీడి పరిశ్రమలు మరింత అభివృద్ధి జరగాలని భావిస్తూ 60 ఎకరాలతో మరో పారిశ్రామిక వాడకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గురువారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా పలాస కాష్యూ మ్యానుఫ్యాక్చర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి కృతజ్ఞతలు తెలియజేస్తూ జీడి పప్పుతో తయారీ చేసిన దండను అందజేశారు.



జీడి పప్పు దండతో పీసీఎంఏ సభ్యులు

- ఆకట్టుకున్న గిరిబాలికల నృత్యం

కాశీబుగ్గ: పలాసలో గురువారం జరిగిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సభలో గిరిజన బాలికలు చేసిన థింసా నృత్యం ఆకట్టుకుంది. సభా వేదికకు కుడివైపున ఉన్నటువంటి స్టేజ్‌పై ఇచ్చిన నృత్య ప్రదర్శన ఆహూతులను అలరించింది.



థింసా నృత్యం చేస్తున్న గిరిబాలికలు